క్లుప్తంగా

చికిత్స పొందుతున్న వివాహిత మృతి

కమలాపూర్: మండలంలోని ఉప్పల్‌కు చెందిన మాట్ల రమ్య పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. కాగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఇన్‌స్పెక్టర్ బొలుమల్ల సంజీవ్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఉప్పల్‌కు చెందిన మాట్ల అశోక్‌కు 18 ఏళ్ల క్రితం రమ్యను ఇచ్చి వివాహం జరిపించారు. ఏడాది క్రితం వీరు నూతన ఇళ్లు నిర్మించుకోగా కొన్ని ఆర్థిక ఇబ్బందులు తలెత్తి భార్యాభర్తల మధ్య మనస్పర్ధాలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే ఈ నెల 3న భార్యాభర్తలిద్దరి మధ్య గొడవ జరగడంతో రమ్య క్షణికావేశంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వెంటనే చికిత్స నిమిత్తం 108 ద్వారా హుజూరాబాద్ ప్రభుత్వాస్పత్రికి, అక్కడి నుంచి జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కాగా పరిస్థితి విషమించి రమ్య మృతి చెందినట్లు ఆయన వివరించారు. మృతురాలి తల్లి ఓదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రవళిక ఆత్మహత్య బాధాకరం

శాయంపేట : గ్రూప్– 2 అభ్యర్థిని మర్రి ప్రవళిక ఆత్మహత్య బాధాకరమని బీఎస్పీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్ శనివారం ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లా బిక్కాజిపల్లి గ్రామానికి చెందిన మర్రి ప్రవళిక హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ హాస్టల్‌లో ఉంటూ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీ ఇచ్చిన నోటిఫికేషన్ వాయిదా వేయడం మూలంగా నిరాశకు లోనై సూసైడ్ నోట్ రాసుకొని ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవళిక మరణానికి రాష్ట్ర ప్రభుత్వామే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

పరామర్శ

ఆత్మకూరు: మండలంలోని నాగయ్యపల్లి గ్రామానికి చెందిన మాదాసి ఎర్రసాంబయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని శనివారం ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పరకాల డీఎస్పీ అభ్యర్థి పూరెళ్ళ రమేష్ పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. ఆయన వెంట డీఎస్పీ మండల అధ్యక్షుడు మైదం రవి, నాయకులు సిలువేరు రవి, రాజు, బాలాజీ, రజనీకాంత్, స్వామి ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక


ఎంపికైన శ్రీవాణి

ధర్మసాగర్(వేలేరు) : ఈనెల 8వ తేదీన హనుమకొండ జిల్లా సాఫ్ట్‌బాల్ సెక్రటరీ తాబేటి రాజేంద్రన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా సీనియర్ సాఫ్ట్‌బాల్ సెలక్షన్‌లో వేలేరు కేజీబీవీలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎస్ శ్రీవాణి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈనెల 15, 16 వ తేదీల్లో హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ గ్రౌండ్‌లో జరిగే రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళా సాఫ్ట్‌బాల్ పోటీల్లో హనుమకొండ జట్టు తరుపున పాల్గొననుంది. ఈ సందర్భంగా కేజీబీవీ ఎస్‌ఓ ప్రవంతి, వ్యాయామ ఉపాధ్యాయురాలు కిరణ్మయి, ఉపాధ్యాయులు శ్రీవాణిని అభినందించారు.

బీసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాంచందర్



హన్మకొండ: బీసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర కార్యదర్శిగా చిలువేరు రాంచందర్‌ను నియమించినట్లు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ఏదునూరి రాజమొగిళి తెలిపారు. బీసీ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటున్న వరంగల్‌కు చెందిన చిలువేరు రాంచందర్‌ను బీసీ ఐక్య సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షుడు బీజీఆర్ నారగోని ఆదేశాల మేరకు ఈ పదవిలో నియమించినట్లు ఆయన ఒక ప్రకటనలో వివరించారు.

కాంగ్రెస్ పలు విభాగాల అధ్యక్షుల ఎన్నిక

హసన్‌పర్తి: 2వ డివిజన్ కాంగ్రెస్ వంగపహాడ్ శాఖ పలు విభాగాల అధ్యక్షులను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వంగపహాడ్ శాఖ అధ్యక్షుడిగా వలబోలు రవీందర్, యూత్ అధ్యక్షుడిగా దోమ ప్రవీణ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మంద జీస్, బీసీ సెల్ అధ్యక్షుడిగా ఆనందం, కిసాన్ సెల్ అధ్యక్షుడిగా రాము, మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా యాకుబ్‌ను ఎన్నుకున్నట్లు డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు వెల్లడించారు. కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు పోలం అనిల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మార్త రవీందర్ పాల్గొన్నారు.

సెలవుల్లో జాగ్రత్త!

కాజీపేట: బతుకమ్మ, దసరా సెలవుల నేపథ్యంలో ఇళ్లకు తాళాలు వేసి స్వగ్రామాలు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇన్‌స్పెక్టర్ సార్ల రాజు సూచించారు. కాజీపేట పోలీసు స్టేషన్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ వరుస సెలవుల నేపథ్యంలో పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామని చెప్పారు. కాలనీల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు తారసపడితే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.


ఎల్కతుర్తి : బతుకమ్మలతో ఆట స్థలం వద్దకు వెళ్తూ..


శాయంపేట : శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయంలో..


ఎల్కతుర్తి : తీరొక్క పూలతో బతుకమ్మలు



పరకాల : బతుకమ్మలతో వెళ్తూ..


ఐనవోలు : హనుమాన్ ఆలయం వద్ద ..


ఎల్కతుర్తి : బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఒక్కేసి పువ్వేసి చందమామ..

- ప్రారంభమైన ఎంగిలిపూల బతుకమ్మ
- ఆడిపాడిన ఆడపడుచులు
- డీజేలతో మారుమోగిన పల్లెలు


భీమదేవరపల్లిలో బతుకమ్మ ఆడుతున్న చిన్నారులు, మహిళలు

ఎల్కతుర్తి: తెలంగాణ సాంస్కృతి సంప్రదాయానికి అద్దంపట్టే బతుకమ్మ పండుగ రానే వచ్చింది. శనివారం ఎంగిళిపూల బతుకమ్మ వేడుకలను భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లో మహిళలు, యువతులు, చిన్నారులు ఆనందోత్సవాల నుడుమ వేడుకలు జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి తీరొక్క పూలతో ఎంగిళిపూల బతుకమ్మను పేర్చి సమీప దేవాలయాల వద్దకు చేరుకొని 'ఒక్కేసి పువ్వేసి చందమామా' అంటూ ఆడిపాడారు. అనంతరం ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

శాయంపేట : మండలంలో శనివారం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకులు శనివారం ప్రారంభమయ్యాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో అయా గ్రామాల్లోని ఆలయ ప్రాంగణాల్లో మహిళలు బతుకమ్మ ఆడారు. డిజే పాటలు, కోలాటాలతో సంబురాలు చేసుకున్నారు. గ్రామంలోని శ్రీ శివమార్కండేయ, శ్రీమత్స్యగిరి స్వామి ఆలయాల్లో ఆలయ కమిటీ చైర్మన్లు బాసాని సూర్యప్రకాష్, సామల భిక్షపతి లైట్లు ఏర్పాటు చేశారు.

పరకాల: ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలతో పట్టణంలోని శ్రీచెన్నకేశవస్వామి దేవస్థానం, శ్రీభవాని కుంకుమేశ్వరస్వామి దేవస్థానం సమీపంలోని పశువుల సంతలో కోలహాలం నెలకొంది. చిన్న, పెద్ద తేడా లేకుండా ఆడపడచులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. పెత్ర అమవాస్య రోజున ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు సద్దుల బతుకమ్మ వేడుకలు జరుగన్నాయి. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

ఐనవోలు: మండలంలోని అన్ని గ్రామాల్లో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు శనివారం ప్రారంభయమయ్యాయి. మహిళలు సంతోషంగా తంగేడు, గునుగు, బంతి, చామంతి, మందార, సీతజడ, గుమ్మడి తదితర పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు.

నడికూడ: మండలంలోని పలు గ్రామాల్లో ఎంగిలిపూల బతుకమ్మ సంబురాలు శనివారం ప్రారంభమయ్యాయి. తంగేడు పూలతో బతుకమ్మను పేర్చిన మహిళలు బతుకమ్మ చావడి వద్దకు చేరి ఆటపాటలతో సంబురాలు జరుపుకున్నారు.

కమలాపూర్: మండల వ్యాప్తంగా శనివారం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మహిళలు, యువతులు, చిన్నారులు ఆనందోత్సహాలతో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి, సీతజడ, గుమ్మడి తీరొక్క పూలతో తయారు చేసిన బతుకమ్మలను అందంగా పేర్చి బతుకమ్మ ఆడే ప్రదేశాల వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లారు.

ఆత్మకూరు: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో శనివారం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మహిళలు వైభవంగా నిర్వహించారు. తొలిరోజు అత్యంత భక్తిశ్రద్ధలతో బతుకమ్మను రంగురంగుల, రకరకాల పూలతో పేర్చి గ్రామాల్లోని ఆలయాల వద్దకు తీసుకొచ్చి 'బతుకమ్మ..బతుకమ్మ..ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో' అంటూ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు.

ధర్మసాగర్ : మండల కేంద్రంలో పాటు వేలేరులోని వివిధ గ్రామాల్లో ఎంగిలపూల బతుకమ్మ వేడుకలు శనివారం అంరగంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మహిళలు, చిన్నారులు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో అలరించారు.


ఐనవోలు : బతుకమ్మలతో వెళ్తున్న ఆడపడుచులు


కమలాపూర్ : బతుకమ్మలతో వెళ్తూ..


ఆత్మకూరు : బతుకమ్మ ఆడుతున్న మహిళలు


ధర్మసాగర్ : బతుకమ్మలతో మహిళలు..


వేలేరు : బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేయాలి


ఎన్నికల కోడ్ అమలు తీరును పరిశీలిస్తున్న ఎంపీడీఓ

కమలాపూర్: మండలంలో ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని ఎంపీడీఓ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల నియమావళిలో భాగంగా ఎంపీఓ విమలతో కలిసి శనివారం ఆయన మండలంలోని లక్ష్మీపూర్, గోపాల్‌పూర్, మాదన్నపేట, గూనిపర్తి, శ్రీరాములపల్లి, అంబాల తదితర గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళి అమలు తీరును పరిశీలించారు. గోడలపై రాసిన వాల్ రైటింగ్‌లను పంచాయతీ సిబ్బందితో చెరిపివేయించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లోని వాల్ రైటింగ్స్‌ను పూర్తిగా చెరిపి వేయాలని, రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను తొలగించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఇంటి యజమానుల అనుమతితో రాసిన వాల్ రైటింగ్‌లను అభ్యర్థుల ఎన్నికల ఖర్చులో జమ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యమకారులను విస్మరించిన బీఆర్ఎస్


రోడ్‌షోలో మాట్లాడుతున్న కాళీప్రసాద్‌రావు

దామెర: కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులను విస్మరించిందని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని ముస్త్యాలపల్లి, తక్కళ్లపహాడ్‌లో శనివారం కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీజేపీకి అవకాశమిస్తే రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామని అన్నారు. 9 సంవత్సరాల కాలంలో పరకాలలో జరిగిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. దళిత బంధు, బీసీబంధు, గృహలక్ష్మి పథకాలు ఓట్ల కోసం ప్రవేశపెట్టి బీఆర్ఎస్ నాయకలు, ఎమ్మెల్యే అనుచరులకు మాత్రమే ఇచ్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు, కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు గంకిడి బుచ్చిరెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సూర చందర్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు పిట్టల రమేష్, యువమోర్చ మండల అధ్యక్షుడు చంద్రకిరణ్, నాయకులు గొగ్గూర సతీష్, తోట సంపత్, గొగ్గుర రాజు, శివ, రాకేష్, దిలీప్, రాజేందర్, భిక్షపతి, లక్ష్మీనారాయణ, సురేష్, సుధీర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమన్వయంతో ముందుకెళ్లాలి


డోర్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జెడ్పీ వైస్‌చైర్మన్

ఐనవోలు: బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకెళ్తూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను గెలిపించేందుకు కృషి చేయాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు అన్నారు. మండలంలోని నందనం గ్రామంలో ఎన్నికల ఇన్‌చార్జ్ గోకె కర్ణాకర్, ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోలెపల్లి శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బూత్ కమిటీ, పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ నాయకులు ఇంటింటికెళ్లి ఎమ్మెల్యే అరూరి రమేష్ పదేళ్లుగా చేస్తున్న అభివృద్ధిని వివరించాలన్నారు. రానున్న రోజుల్లో చేయనున్న అభివృద్ధి పనులను చెప్పాలని సూచించారు. అనంతరం డోర్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్, ఇన్‌చార్జ్ అద్దగూడి సతీష్‌కుమార్, సర్పంచ్ యాకర మంజుల యాదగిరి, మండల యూత్ అధ్యక్షుడు నరేష్, బూత్ కన్వీనర్లు పిట్టల సుధాకర్, మరుపట్ల దేవదాసు, చీకటి యుగందర్, బరిగెల ఏలియా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జానుల్లా షహీద్ కబ్రస్థాన్‌ను కాపాడుకుందాం


సమావేశంలో మాట్లాడుతున్న నూరొద్దీన్

ఖిలా వరంగల్: వరంగల్ ఫోర్ట్‌రోడ్డులోని హజ్రత్ సయ్యద్ జానుల్లా షహీద్ కబ్రస్థాన్‌ను సమష్టిగా కాపాడుకుందామని జానుల్లా షహీద్ దర్గా, కబ్రస్థాన్ కేర్ టేకర్ ఏకే.తన్వీర్, కబ్రస్థాన్ అధ్యక్షుడు మహ్మద్ నూరొద్దీన్ అన్నారు. ఈమేరకు వరంగల్ శంభునిపేటలో శనివారం జరిగిన హజ్రత్ సయ్యద్ జానుల్లా షహీద్ కబ్రస్థాన్ అభివృద్ధి కమిటీ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కబ్రస్థాన్‌లో వీధి దీపాలు లేక అంధకారం నెలకొందని అన్నారు. రాత్రి వేళల్లో సమాధి చేసేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. కబ్రస్థాన్ ఆవరణంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు తావులేకుండా అసంపూర్తిగా ఉన్న ప్రహరీ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. అదరూ సమిష్టిగా ఉంటూ కబ్రస్థాన్‌ను కాపాడుకుందామని ఆయన కోరారు. సమావేశంలో ఎండీ.గౌస్ పాషా, మన్సూర్ అలీ, ఎంఏ.ఫహీమ్, మహిమూద్‌పాషా, ముఖుత్ ఖాన్, జకీర్, వలీ, షేక్ తహసీన్, ముసైద్ తైసీర్, మొహిసిన్, ఖహీమ్, సంబాని, ముజాహిద్, రహీమాన్, సర్వర్ బేగ్, అమీర్, దస్తగిరి, సలీమ్, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

బాలికను వేధిస్తున్న యువకుడిపై కేసు

కాజీపేట: కొంతకాలంగా బాలికను బెదిరిస్తూ శారీరక వాంఛ తీర్చుకుంటున్న ఓ యువకుడిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఇన్‌స్పెక్టర్ సార్ల రాజు తెలిపారు. సీఐ కథనం ప్రకారం చింతల్ బస్తీ రైల్వే క్వార్టర్స్ సమీపంలో ఉండే బాలికను బాపూజీనగర్ కూరగాయల మార్కెట్ ప్రాంతానికి చెందిన బొక్క అభిలాష్ మాటలతో మభ్యపెడుతూ లైంగిక వేధింపులకు గురిచేస్తున్నాడు. ఈ విషయం తెలిసిన బాలిక తల్లి.. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

ఖిలా వరంగల్: తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ వరంగల్ 41వ డివిజన్ శంభునిపేట విశ్వనాథ కాలనీలో సామాజిక కార్యకర్త ఎం డీ.ఫసి ఆధ్వర్యంలో మహిళలు ఖాళీ బిందెలతో శనివారం రోడ్డెక్కారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ తాగునీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. మూడేళ్ల క్రితం మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటు చేశారని, ఇప్పటి వరకు తాగునీరు సరఫరా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సమస్యను పరిష్కరించాలని అనేక సార్లు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. ప్రజా ప్రతినిధులు కన్నెత్తి చూడడం లేదని ఎద్దేవాచేశారు.

ప్రపంచ శాంతికి బౌద్ధ మార్గం అనుసరణీయం

హసన్‌పర్తి: ప్రపంచ శాంతికి బౌద్ధ మార్గం అనుసరణీయమని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. 65వ డివిజన్ దేవన్నపేటలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆలోచన విధానంతో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అమెరికాలో 19 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని నెలకొల్పడం హర్షనీయమని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చుంచు రవి, పీఏసీఎస్ డైరెక్టర్ విజేందర్, కాంగ్రెస్ నాయకుడు సందెల చిన్న, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మైకేల్ పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఆర్‌సీ వార్షికోత్సవం

హన్మకొండ: నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్స్ అండ్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ (ఎన్‌హెచ్ఆర్‌సీ) సంస్థ మొదటి వార్షికోత్సవాన్ని హనుమకొండ అలంకార్ జంక్షన్ సమీపంలోని ఓ ఫంక్షన్‌హాల్ శనివారం నిర్వహించారు. ఎన్‌హెచ్ఆర్‌సీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. మానవ హక్కులు, మహిళా అభ్యున్నతికి తమ సంస్థ నిరంతరం కృషి చేస్తోందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. మానవహక్కుల పరిరక్షణకు అందరూ కృషి ఏచయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాధ్యులు త్రివిక్రమ్‌గౌడ్, కాసగాని వేణుగౌడ్, శ్రీనివాస్, శ్యామ్, సంతోష్‌కుమార్, విజయ్, లక్ష్మయ్య, మేఘరాజ్, సుబ్రహ్మణ్యం, కల్యాణ్, రాజగోపాల్, వేణు, అమరావతి, సరిత, సుప్రియ, తస్లీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వాలీబాల్ ఎంపిక పోటీలు


మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

హన్మకొండ: పాఠశాల క్రీడల సమాఖ్య అండర్–17 బాలబాలికల ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి వాలీ బాల్ ఎంపిక పోటీలు శనివారం హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఉత్సాహంగా జరిగాయి. ఈఎంపిక పోటీలకు ముఖ్య అతిథి గా పీఈటీల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి ప్రభాకర్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకు మహబూబ్‌నగర్‌లో జరగనున్న 67వ రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ టోర్నమెంట్‌లో పాల్గొంటారని ఎస్‌జీఎఫ్ వరంగల్ సెక్రటరీ వెంకట్‌రెడ్డి తెలిపారు. బాబు, భిక్షపతి, రఘువీర్, వెంకన్న పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభకు తరలిరావాలి


సమావేశంలో మాట్లాడుతున్న నాగుర్ల వెంకన్న

ఎల్కతుర్తి: నేడు హుస్నాబాద్‌లో నిర్వహించతలపెట్టిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని రాష్ట్ర రైతు రుణ విమోచన సమితి చైర్మన్ నాగుర్ల వెంకన్న పిలుపునిచ్చారు. భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండల కేంద్రాల్లో శనివారం విలేకరుల సమవేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్‌కు సెంటిమెంట్‌గా హుస్నాబాద్ సభ ఉంటుందన్నారు. హుస్నాబాద్ నుంచే సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారానికి శంఖారావం పూరించనున్నట్లు ఆయన వెల్లడించారు. రాబోయో ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రైతులకు 24గంటల ఉచిత కరెంట్, రైతుబంధు, రైతుబీమా, రైతులకు సరిపడా కాళేశ్వరం ప్రాజెక్టు నీరు, వికలాంగులకు, వృద్ధులకు పింఛన్, కేసీఆర్ కిట్టు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌తో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. హుస్నాబాద్‌లో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు నాయకులు, అభిమానులు, ప్రజలు కార్యకర్తలు, అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. జెడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్, భీమదేవరపల్లి ఇన్‌చార్జ్ శోభన్‌కుమార్, డాక్టర్ ప్రతిక్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సమ్మయ్యగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, సర్పంచ్ కొమ్మిడి నిరంజన్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కడారి రాజు, నాయకులు మహేందర్, తంగెడ మహేందర్, శేషగిరి, సూరయ్య, అల్లకొండ రాజు, పాల్గొన్నారు.

ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు


ముస్తబవుతున్న భ్రమరాంభిక అమ్మవారి ఆలయం

ఐనవోలు: మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రవాస భారతీయులు సరాబు మోహన్–లలిత దంపతులు నిర్మించిన భ్రమరాంభికదేవి ఆలయంలో ఆదివారం నుంచి ఈనెల 23 వ తేదీ వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు ఈఓ అద్దంకి నాగేశ్వర్‌రావు తెలిపారు. రోజు వారి పూజల్లో పాల్గొనే భక్తులు ఈఓ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. శైవాగమోక్తంగా జరిగే ఉత్సవాల్లో నవదుర్గ అలంకారాలు, ఉపనిషత్, చండీ సప్తశతి పారాయణాలు, శ్రీచక్రార్చన, చండీ హవనంతో పాటు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 15వ తేదీన శైలపుత్రి అలంకారం, 16న బ్రహ్మచారిణి అలంకారం, 17న చంద్రఘంటా అలంకారం, 18న కూష్మాండ దుర్గ అలంకారం, 19న స్కంధమాత అలంకారం, 20న కాత్యాయని అలంకారం, 21న కాళరాత్రి అలంకారం, 22న మహాదుర్గ అలంకారం, 23న సిద్ధి ధాత్రి అలంకారం, భ్రమరాంభిక నిజరూప దర్శనం ఉంటుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

'అక్రమ బైండోవర్లను సహించేదిలేదు'


మాట్లాడుతున్న గుండెకారి కోటేశ్వర్‌రావు

ఐనవోలు: ఎలాంటి కేసులు లేని వ్యక్తులను బైండోవర్లు చేస్తే సహించేదిలేదని బీజేపీ జిల్లా కార్యదర్శి గుండెకారి కోటేశ్వర్‌రావుఅన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రెండు పర్యాయాలు బీజేపీ నుంచి జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీచేశానని, ప్రస్తుతం హనుమకొండ జిల్లా బీజేపీ కార్యదర్శిగా కొనసాగుతున్నట్లు చెప్పారు. స్థానిక ఎస్సై తనను బెదిరించి, బలవంతంగా బైండోవర్ చేసి తహసీల్దార్ ఎదుట హాజరు పరిచారని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి ఎస్సైపై చర్య తీసుకోవాలని లేని పక్షంలో ఢిల్లీలోని ఎలక్షన్ కమిషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తానని ఆయన వెల్లడించారు.